క్లుప్తంగా

నిర్మాణ పనుల పరిశీలన



శనగపాడు(పెనుగంచిప్రోలు): మండలంలోని శనగపాడులో రూ.40 లక్షలతో చేపట్టిన గ్రామ సచివాలయ భవనం పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఈ భవన నిర్మాణ పనులను ఎంపీపీ మార్కపూడి గాంధీ గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, కొద్దిరోజుల్లో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుచే ప్రారంభోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కీసర లోకేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ నాయకులు జక్కులూరి దేవదాసు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు మేలు చేసేలా చర్యలు



నందిగామ టౌన్: మిర్చి రైతులకు భరోసా, భద్రత కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. మిర్చి కొనుగోలుకు సంబంధించి స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖాధికారులు, కోల్డ్ స్టోరేజ్ యజమానులతో గురువారం రాత్రి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ రైతులకు మేలు జరిగేలా వ్యవసాయ మార్కెట్ కమిటీనే మిర్చి కొనుగోలు చేసేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. త్వరలోనే యార్డులో మిర్చి కొనుగోలు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జేడీ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, ఏడీఎం మంగమ్మ, డీడీ లావణ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూములకు రక్షణ

వెంకటాపురం(పెనుగంచిప్రోలు): గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర భూముల సర్వేతో రైతుల భూములకు శాశ్వతంగా రక్షణ లభిస్తుందని ఎంపీపీ మార్కపూడి గాంధీ అన్నారు. స్థానిక సచివాలయంలో రీసర్వేకి సంబంధించి రైతుల అభ్యంతరాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ అధికారులు భూముల సర్వే నిర్వహించారని, రైతులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించి వారికి అవసరమైన సూచనలు చేస్తున్నారన్నారు.సర్పంచ్ కూచి నర్సయ్య, వీఆర్వో నరసింహారావు, గ్రామ కార్యదర్శి సునీల్ కుమార్, గ్రామ నాయకులు మాదల ఉగ్రనరసింహారావు, జక్కులూరి దేవదాసు, కూచి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు ఇవ్వాలని వినతి

వత్సవాయి : డప్పు కళాకారులకు తక్షణమే గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కుటుంబరావు కోరారు. ఈ మేరకు కళాకారులతో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో ఏవో బి.రాజు, ఈవోపీఆర్డీ మాధవిలకు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం కుటుంబరావు మాట్లాడుతూ గుర్తింపు కార్డులను రాష్ట్రంలోని కళాకారులకు అందరికీ విజయవాడ నుంచి కాకుండా ఏ జిల్లా కేంద్రంలో ఆ జిల్లా వారికి కార్డులను అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు చిరుమామిళ్ల హనుమంతురావు, బి.రాము, మండల సంఘ అధ్యక్షులు జి.ఆదాం, నాయకులు వి.వెంకటరత్నం, కె.వీరబాబు, బెంజిమిన్, బాబు, నాగేశ్వరరావు, ప్రభాకర్, శివయ్య పాల్గొన్నారు.

నేటినుంచి పల్లెకు పోదాం కార్యక్రమం

పెనుగంచిప్రోలు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెపోదాం కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని పెనుగంచిప్రోలు ఎంపీడీవో కె.సిద్ధారెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 10న శనగపాడు, 14న సుబ్బాయిగూడెం, 15న గుమ్మడిదూర్రు, 16న అనిగండ్లపాడు-1, 17న అనిగండ్లపాడు-2, 20న శివాపురం, 21న ముచ్చింతాల, 22న పెనుగంచిప్రోలు-1, 23న పెనుగంచిప్రోలు-2 సచివాలయ పరిధిలో పల్లెకుపోదాం కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

చర్మకారుల సంఘం ఏర్పాటు

చందర్లపాడు(నందిగామ): మండలంలోని చింతలపాడులో గురువారం చర్మకారుల సేవా సంఘం కార్యవర్గ ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చర్మకారుల ప్రత్యేక సమావేశం నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా కురగంటి శ్రీనివాసరావు, కార్యదర్శిగా కాస్తాల జైపాల్, ఉపాధ్యక్షుడిగా వేల్పుల శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షుడిగా భానుచందర్‌తోపాటు మరో 15 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



తొర్రగుంటపాలెంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



పొన్నవరంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నందిగామ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



నందిగామలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్

పేదల ముఖ్యమంత్రి జగన్

జగ్గయ్యపేట అర్బన్: కుల, మత, వర్గ, పార్టీలకతీతంగా సమాజంలో పేదలందరి జీవితాలు బాగుపడేలా సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల ముఖ్యమంత్రిగా నిలిచారని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని స్థానిక 15వ సచివాలయం పరిధిలోని తొర్రగుంటపాలెంలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఉదయభాను, వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు నూతలపాటి హనుమయ్యతో కలసి తొలుత సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయ పరిధిలో ఆయా సంక్షేమపథకాలు, అభివృద్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. ప్రధాన కూడలిలో బొడ్డురాయి వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో ఉదయభాను మాట్లాడుతూ దేశచరిత్రలో 99.5శాతం హామీలను అమలుచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. తద్వారా విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచారన్నారు.అందుకే ఏపీకి మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని, ఇది చారిత్రక అవసరమని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో 34వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇవ్వగా, జగన్ పాలనలో 4.93 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని గుర్తుచేశారు. జగనన్న పాలనలో అన్ని రంగాల్లో విప్లవాత్మకమైన అభివృద్ధి జరిగిందన్నారు. జగన్ ప్రతి ఇంటికి చేసిన మేలును, పాలనను చూసి మరొకసారి ఆశీర్వాదించాలని కోరారు. 15వ సచివాలయం పరిధిలోని ప్రజలకు రూ.15కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. తొర్రగుంటపాలెంలో 300మందికి వచ్చే మార్చి నాటికి ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు సేకరించిన భూమిపై టీడీపీ వారు కోర్టులో కేసులు వేయించారని విమర్శించారు. రూ.2.50కోట్లతో నిర్మిస్తున్న టీటీడీ కళ్యాణమండపాన్ని మార్చిలో ప్రారంభిస్తామని చెప్పారు. వార్డు కౌన్సిలర్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు బద్దూనాయక్, షేక్ మొహిద్దీన్, చారుగుండ్ల కొండ, గుంజ లక్ష్మణ్, సచివాలయాల కన్వీనర్లు పూసల పుల్లారావు, కాసర్ల బాలస్వామి, ధరావత్ శ్యామల, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాబు, నాయకులు జంగాల వాసు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మక్కపేట గ్రామస్తులకు రూ.20.17కోట్ల లబ్ధి

మక్కపేట(వత్సవాయి): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో వత్సవాయి మండలంలోని మక్కపేట గ్రామస్తులకు ఆయా సంక్షేమ పథకాల ద్వారా ఈ నాలుగున్నరేళ్లలో రూ.20.17కోట్ల లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. మండలంలోని మక్కపేటలో గురువారం ఆయన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతిలేని పాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు చిన్నాభిన్నం చేసిన వ్యవస్థలను గాడిలో పెట్టడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అందుకే ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆర్థికసాయాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నారన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి, ప్రభుత్వం అవసరం రాష్ట్రప్రజలకు ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు నూతలపాటి హనుమయ్య, సర్పంచ్ గుడేటి శారమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఆళ్ల కుమారి, ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణిశ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకరరావు, సచివాలయాల కన్వీనర్ లేళ్ల నాగేంద్రరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు కనగాల రమేష్, సొసైటీ అధ్యక్షులు కొండబోలు బ్రహ్మం, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి గాదెల రామారావు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎం.రమేష్‌బాబు, కార్యదర్శి కొమరగిరి సంక్రాంత్, వీఆర్వో జి.స్వామి పాల్గొన్నారు.

వెంకటాపురంవాసులకు రూ.29.09కోట్ల లబ్ధి

వెంకటాపురం(పెనుగంచిప్రోలు): రాష్ట్రంలో మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని వెంకటాపురంలో గురువారం రాత్రి ' వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సచివాలయ పరిధిలో ప్రజలకు జగనన్న పాలనలో జరిగిన సంక్షేమ, అభివృద్ధికి సంబంధించిన లబ్ధిని వివరించే డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ వెంకటాపురం సచివాలయ పరిధిలోని ప్రజలకు ఈ నాలుగున్నరేళ్లలో రూ.29.09కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. పేదల సంక్షేమానికి కట్టుబడిన జగనన్న ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని కోరారు. అనంతరం ఇంటింటికి వైఎస్సార్ జెండా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య, సర్పంచ్ కూచి నర్సయ్య, ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు గుంటుపల్లి వాసు, కనగాల శ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, వైఎస్సార్ సీపీ గ్రామాధ్యక్షుడు పొన్నం వెంకటేశ్వరరావు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు వూట్ల నాగేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, గ్రామ నాయకులు మాదల ఉగ్రనరసింహారావు, కుంటముక్కల భద్రమ్మ, తమ్మిశెట్టి సోమయ్య, దేరంగుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అందరికీ మేలు

పొన్నవరం(వీరులపాడు): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మంచి చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు కొనియాడారు. మండలంలోని పొన్నవరంలో గురువారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సచివాలయ ఉద్యోగులతో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో తప్ప మిగిలిన సమయంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు కనిపించేవారు కాదన్నారు. కానీ సీఎంజగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజాప్రతినిధులు ప్రజల ఇళ్ల ముంగిటకే వస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో అర్హతతో సంబంధం లేకుండా జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నేతలు సిఫారసు చేసిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేవన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మధ్యవర్తులకు ఆస్కారం లేకుండా అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు మంచి చేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అండగా ఉండి రానున్న ఎన్నికలలో మద్దతు పలికి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. అనంతరం వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తిసౌజన్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, ఏఎంసీ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, మాజీ వైస్ చైర్మన్ నువ్వుల విశ్వనాథం, సర్పంచ్ షోడగిరి రాజశ్రీ, ఎంపీటీసీ సభ్యుడు శీలం రమణారెడ్డి, నాయకులు పూలా రాంబాబు, జ్ఞానారెడ్డి, కోట రామారావు, ఎంపీడీవో అరుంధతీ దేవి పాల్గొన్నారు.



మక్కపేటలో మాట్లాడుతున్న ఉదయభాను



ముప్పాళ్లలో ర్యాలీ చేస్తున్న అరుణ్‌కుమార్, నాయకులు



వెంకటాపురంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను, నాయకులు

నందిగామను అభివృద్ధి చేస్తుంటే...అడ్డుకుంటున్నారు

నందిగామ టౌన్: తాము నందిగామను అభివృద్ధి చేస్తుంటే అడ్డుకునే ప్రతిపక్ష పార్టీ ఉండటం ఇక్కడ దౌర్భాగ్య పరిస్థితికి నిదర్శమని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని తొమ్మిది, పదివార్డుల పరిధిలోని ఐదో సచివాలయంలో గురువారం రాత్రి ఆయన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఐదోసచివాలయ పరిధిలో ప్రజలకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఈ నాలుగున్నరేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా రూ.18కోట్లు అందించినట్లు చెప్పారు. అభివృద్ధి కోసం తాము కృషి చేస్తుంటే మాజీఎమ్మెల్యే సౌమ్య మాత్రం తనపార్టీ నాయకులతో కోర్టులలో కేసులు వేయిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి, వార్డు ఇన్‌చార్జ్‌లు విశ్వనాథపల్లి కృపారావు, కోలేటి నాగరాణి, ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, నాయకులు బండారు వెంకట్రావ్, యాకుబ్ అలీ, షేక్ జాఫర్, మున్సిపల్ కమిషనర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముప్పాళ్లలో..

మండలంలోని ముప్పాళ్లలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ నిర్వహించారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. గ్రామస్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ముప్పాళ్లకు విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయిస్తామని గతంలో ఎంతో మంది పాలకులు హామీలిచ్చి విస్మరించారని విమర్శించారు. హామీ ఇవ్వకపోయినా కూడా సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, కందుల నాగేశ్వరరావు, నల్లాని సాయి, రమాదేవి, శాఖమూరు వెంకట కుమారి, రాయల జానకి రామయ్య, బండారుపల్లి కపిల్, నల్లాని అయ్యన్న, కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు : ఏసీపీ

నందిగామ: నిబంధనల ప్రకారమే వ్యాపారులు బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేయాలని ఏసీపీ జనార్దన్‌నాయుడు సూచించారు. పట్టణంలో దీపావళి మందుల దుకాణాలు ఏర్పాటు చేయబోయే ప్రాంతాన్ని గురువారం సాయంత్రం పలు శాఖల అధికారులతో కలిసి ఏసీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవన్నారు. తహశీల్దార్ నరసింహారావు, ఇన్‌స్పెక్టర్ హనీష్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో..

జగ్గయ్యపేట అర్బన్: బాణసంచా అమ్మకందారులు తగు జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని నందిగామ ఏసీపీ జనార్దన్‌నాయుడు సూచించారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్ గ్రౌండ్స్‌లో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన దీపావళి మందుల షాపులను పట్టణ ఎస్ఐ బీవీ రామారావుతో కలసి గురువారం ఆయన పరిశీలించారు. నిబంధనలు తప్పకుండా పాటించాలని దుకాణాదారులకు సూచించారు.



పేటలో మాట్లాడుతున్న ఏసీపీ జనార్దన్‌నాయుడు

నాడు-నేడుతో మారిన రూపురేఖలు

ఏపీసీ ఉమామహేశ్వరరావు

కంచికచర్ల : నాడు-నేడు పథకం కింద చేపట్టిన పనులతో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలను మారిపోయాయని సర్వశిక్షాభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. కంచికచర్లతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నాడు-నేడు పథకం కింద చేపట్టిన అంగనవాడి కేంద్ర భవన నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా శాశ్వత భవన నిర్మాణాలను చేపడుతోందని వివరించారు. నాడు-నేడు కింద పాఠశాలల్లో మౌలికవసతులు ఎంతో మెరుగుపడ్డాయని తెలిపారు. భవన నిర్మాణ పనులన్నీ ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలని, నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. నిర్మాణ పనులను త్వరతిగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నారుల నుంచి కళాశాలలో చదివే విద్యార్థులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారని గుర్తుచేశారు. అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నందున, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని సూచించారు. అసిస్టెంట్ కమ్యూనిటీ మొబలైజింగ్ అధికారి సదారత్, ఎంఈవో బి. బాలాజీ, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కంచికచర్లలో అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడుతున్న ఏపీసీ ఉమామహేశ్వరరావు

100 రోజులుగా రాజన్న ఉచిత భోజనం

జగ్గయ్యపేట అర్బన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి ఆశయాల స్ఫూర్తితో, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరుపేదలు, నిరాశ్రయులు, అభాగ్యుల కోసం స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయం ఏర్పాటు చేసిన రాజన్న ఉచిత భోజనం కార్యక్రమం 100రోజులుగా నిర్విరామంగా కొనసాగుతోంది. వందో రోజును పురస్కరించుకుని గురువారం ప్రత్యేక స్వీట్లతోపాటు రుచికరమైన భోజనాన్ని పేదలకు వడ్డించారు. ఈ రోజున సుమారు 1400 మందికిపైగా ఉచిత భోజనాలు చేశారని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్ తెలిపారు. పట్టణంలోని పేదలు, పట్టణానికి ఆయా పనులపై వచ్చేవారు భోజనానికి ఇబ్బంది పడకుండా వారికి ప్రతిరోజూ భోజనవసతి కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు ముత్యాల శేషు, సలాది సూరిబాబు, యలమంచి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



భోజనాలను వడ్డిస్తున్న ఆకుల శ్రీకాంత్, నాయకులు

నేడు 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం

నందిగామ: నందిగామ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో పి.సాయిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు కొనసాగుతుందని వివరించారు. కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆయా సమస్యలపై ప్రజల నుంచి వచ్చే అర్జీలను స్వీకరించి, పరిష్కరిస్తామని వివరించారు.

పంట పొలాల పరిశీలన



నందిగామ: వర్షాభావ పరిస్థితుల కారణంగా నందిగామ మండలంలోని ఆయా గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నాయకులు పరుచూరి రాజేంద్ర బాబు, చుండూరు వెంకట సుబ్బారావు, లంకా దుర్గారావు పాల్గొన్నారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలు

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట పట్టణం నాలుగో సచివాలయం పరిధిలోగల రైల్వేవ్యాగన్ రోడ్, మండలంలోని పోచంపల్లి, వత్సవాయి మండలంలోని భీమవరం, పెనుగంచిప్రోలు మండలంలోని శనగపాడులో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. అందరూ పాల్గొనాలని ఆ ప్రకటనలో కోరారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

నందిగామ: పట్టణ పరిధిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం తెలిపారు. పట్టణంలోని 10వ వార్డు పరిధిలో జరుగుతున్న దోమల నివారణ చర్యలను గురువారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి సుబ్బారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పవిత్రోత్సవాలు

నందిగామ: పట్టణంలోని కూరగాయల మార్కెట్ బజార్‌లోగల సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామివారి పవిత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం స్నపన తిరువంజనం, పంచామృత అభిషేకాలు, మహా శాంతి హోమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

ఘనంగా జాతీయ న్యాయసేవా దినోత్సవం

నందిగామ: న్యాయసేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకే ప్రత్యేక ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పట్టణంలోని జిల్లా 16వ అదనపు కోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు తెలిపారు. జాతీయ న్యాయసేవ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయమూర్తుల ఆధ్వర్యంలో న్యాయవాదులతో కలిసి నందిగామ పట్టణంలో గురువారం ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. న్యాయస్థానాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చట్టాలపై కనీస అవగాహన అవసరమన్నారు. ఈ ర్యాలీలో ఆయా కోర్టుల న్యాయమూర్తులు వి.లక్ష్మీరాజ్యం, పి.తిరుమలరావు, షేక్ రియాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు, న్యాయవాదులు ఈశ్వర ప్రగడ రంగారావు, షేక్ ఆజాద్, మట్టా ప్రసాద్, ప్రకాష్, ఎక్కిరాల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది

పాడి రైతులకు బోనస్ పంపిణీ

ముండ్లపాడు(పెనుగంచిప్రోలు): రైతులకు వ్యవసాయంతోపాటు పాడి ద్వారా అదనపు ఆదాయం సమకూరుతోందని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. స్థానిక పాలకేంద్రంలో పాడి రైతు సంక్షేమం మన మతం-అలుపెరగని సేవే మన అభిమతం కార్యక్రమంలో భాగంగా 2022-23లో సంఘం ఆర్జించిన నికరలాభంలో ముండ్లపాడు పరిధిలోని 84 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.2,57,571లను బోనస్‌గా పంపిణీ చేశారు. ఈసందర్భంగా చలసాని మాట్లాడుతూ మేలు జాతి సెమన్‌ను సబ్సిడీపై రూ.50లకే అందిస్తున్నామన్నారు. కాల్షియం, మినరల్ మిక్చర్ పశుదాణా వినియోగంతో అధిక పాల దిగుబడులు సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా బోర్డు డైరక్టర్ ఎన్.నాగేశ్వరరావు, చెరుకూరి లవయ్య, చిల్లకల్లు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ సంపత్‌కుమార్, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, పాల సంఘ అధ్యక్షులు కె.రామనాథం, సూపర్‌వైజర్ రమణ, రైతులు పాల్గొన్నారు.



రైతులకు బోనస్ అందిస్తున్న జిల్లా యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు